**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.11.2018.**

## చనిపోయిన మహిళా హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమీషనర్

గత కొంత కాలంగా విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు. దీని వలన మరణించిన లేద పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఆ చనిపోయిన మరియు పదవీవిరమణ చేసిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోసియేషన్ ప్రయత్నిస్తోన్న విషయం విదితమే.

ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలోని వివిద పోలీస్‌స్టేషన్‌లలో 35 సంవత్సరాల పాటు హోంగార్డుగా విధులు నిర్వహించిన శ్రీ ఇ.విష్ణు ప్రియ(డబ్ల్యూ.హెచ్.జి-552) ది.22.02.2018వ తేది అనారోగ్యం కారణంగా మృతి చెందగా, తన మేనకోడలు అయిన శ్రీమతి ఎ.బిందు మాధవికి రూ.3,89,600/- నగదు కలిగిన చెక్కును పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి చేతులు మీదగా పోలీస్ కమీషనర్ కార్యలయంలో ది.02.11.2018న అందజేయడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో విజయవాడ అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్ మరియు హోంగార్డు ఏసిపి శ్రీ రామకృష్ణ, హోంగార్డు ఆర్.ఐ, తదితరులు పాల్గొన్నారు.

-- xx --